

రైతు కష్టం మళ్లీ వర్షా ర్పణం అయ్యింది. శ్రమకుతగ్గ ఫలితం కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న రైతుకు అకాల వర్షం తీవ్ర నష్టాల పాల్జేసింది. అర్ధరాత్రి కురిసిన వర్షా నికి చిన్న, సన్నకారులు రైతులు అతలాకుతలం అయ్యారు. వరి, మొక్కజొన్న పంటలు అపార నష్టాన్ని మిగిల్చాయి. మామిడి రైతులు కన్నీళ్లు మిగిలాయి. ఆదుకోవాలంటూ ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నాడు అన్నదాత. తమకు తగిన నష్టపరిహారం అందించాలని కోరుకుంటున్నాడు.



మక్క చేనంతా

## నేలవాలింది..

అకాల వర్షా నికి పంటంతా దెబ్బతిన్నది. మక్క చేనంతా నేలవాలింది. ఈ సీజన్ లో పంటంతా లాసే.. అధికారులు, ప్రభుత్వం స్పందించి పరిహారం అందించి ఆదుకోవాలి.
మాదుగుల మహేష్, బాధిత రైతు

మమ్మల్ని సర్కారు

## ఆదుకోవాలె

చేతికొచ్చిన పంట అకాల వర్షా నికి నేలపాలైంది. పెట్టుబడి కూడా మిగిలేలా కాదు. కైకిళ్ల ఖర్చులు కూడా మీద పడేలా ఉన్నయి. మమ్మల్ని సర్కారు ఆదుకోవాలె.
గొడుగు స్వామి, బాధిత రైతు



# అయ్యో.. అన్నదాత!

- అకాల వర్షంతో తీవ్ర నష్టం
- వంద ఎకరాలకు పైగా వర్షా ర్పణం
- ఆదుకోవాలంటూ ప్రభుత్వం వైపు చూపు
- పంట నష్టం సర్వే చేశామన్న అధికారులు
- త్వరితగతిన నివేదిక పంపుతామని భరోసా

**శెనార్తి మీడియా, గన్నేరువరం :**

ప్రకృతి ప్రకోపానికి మరోసారి అన్నదాత బలయ్యాడు. అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయాడు. చేతికందే సమయానికి పంట మొత్తం వర్షార్పణమయ్యిందని ఆవేదనకు గురవుతున్నాడు. బుధవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లింది. గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామంలో రైతులు మాదుగుల మహేష్, గొడుగు స్వామి లకు చెందిన మొక్కజొన్న పంట మొత్తం నేలకొరిగింది. ఇదే గ్రామంలో మామిడి తోటల్లో మామిడి కొమ్మలు విరిగిపడడంతో పాటు పెద్ద మొత్తంలో మామిడి కాయలు నేలరాలిపోయాయి. పంట చేతికి అందే క్రమంలో ప్రకృతి విపత్తుతో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టం ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### త్వరలో అధికారులకు నివేదిక

గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామంలోని ఇద్దరు రైతులకు చెందిన 3 ఎకరాల మామిడి తోటకు తీవ్ర నష్టం జరిగింది. ఈదురు గాలులకు మామిడి కొమ్మలు విరిగి, పండ్లు నేల రాలాయి. రైతులు అధైర్య పడవద్దు. ప్రభుత్వం అండగా ఉంటుంది. రైతుల పంట నష్టం పై వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆమె తెలిపారు.

**రవళి - డివిజనల్ అధికారి**

### పంట నష్టంపై సర్వే చేశాం

పంట నష్టం సర్వే చేశామని, 33 శాతం కంటే ఎక్కువ డామేజ్ అయిన పొలాలను, అలాగే మక్కజొన్న పంటల ను సందర్శించి జిల్లా వ్యవసాయ అధికారికి, కరీంనగర్ కలెక్టర్‌కు ప్రాథ మిక నివేదిక పంపాం. మండలంలో మాదాపూర్,పీచుపల్లి జంగాపల్లి గ్రామాల్లో ఈ పంట నష్టం జరిగింది. 40 మంది రైతులకు చెందిన 126 ఎకరాల్లో వరి, ఆరుగురు రైతులకు చెందిన మక్కజొన్న పంట 15 ఎకరాలు దెబ్బతిన్నది.

**- కిరణ్మయి, మండల వ్యవసాయ అధికారి**

నేడుకల్యాణలక్ష్మి, షాదీ ముబారక్

# చెక్కుల పంపిణీ

**శెనార్తి మీడియా, హుజురాబాద్ :**

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మి కుంట మండలానికి చెందిన 233 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద మంజూరైన చెక్కులను నేడు శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేయనున్నారు. హుజురాబాద్ క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగనుం దని జమ్మికుంట తహసీల్దార్ రమేష్ ప్రక టించారు. లబ్ధిదారులు సకాలంలో కార్యా



లయానికి హాజరుకావాలని ఆయన సూచించారు. చెక్కుల పంపిణీ అనంతరం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# వైభవంగా రథోత్సవం

దాచారం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. పురవీధులలో వాడవాడ ఊరేగింపుగా రథయాత్ర సాగింది. స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మంగళహారతులు ఇచ్చారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జాతరను ఘనంగా నిర్వహించారు.

- శెనార్తి మీడియా, బెజ్జంకి

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**శెనార్తిమీడియా, వేములవాడ:** చట్టపరంగా మహిళలకు సైతం సమాన హక్కులు ఉన్నాయని, ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకో వాలని సిరిసిల్ల సివిల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి మహిళల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి వివిధ రకాల హక్కులు లభించాయని, ఇదే క్రమంలో మహిళలకు సమాన హక్కులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి మహిళలు అవగాహన పెంచుకొని వాటిని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల నుంచి మొదలుకొని ప్రతి ఒక్క రికి చట్టాలలో ఉన్న హక్కులు వాటిని సద్వినియోగం చేసుకునే అంశంపై ప్రతి ఒక్కరు తెలుసుకున్నప్పుడే న్యాయాన్ని పొందగలుగుతారని సూచించారు. న్యాయ స్థానం అందరికీ అందుబాటులో ఉండి సమాన హక్కులు కల్పిస్తుందని భావించా లన్నారు. మహిళలకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా, ఇతర సమస్యలు ఉన్న న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమను తాము కాపాడుకునే హక్కులు ఉన్నాయని వాటిని వివరించారు. విద్యావంతులుగా సమాజానికి అందుతున్న తరుణంలో ప్రతి విషయంపై అవగాహన పెంపొందించుకొని తమ వంతుగా సహాయాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాల సభ్యుడు చింతోజు భాస్కర్, సేవా సేవా సంస్థ సభ్యుడు కుమార్, న్యాయవాది రమేష్, ప్రిన్సిపాల్ కే లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులు అధ్యాపకులు ఉన్నారు.

# మంత్రుల పర్యటనకు పటిష్ట భద్రత

**శెనార్తి మీడియా, సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల
ఎస్పీ మహేష్ బీ గితే

సిరిసిల్ల పట్టణ పరిధిలోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం నలుగురు మంత్రుల రానుండడంతో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్తమనికి మంత్రుల రాక సందర్భంగా సుమారు 300 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. యూనిట్ ప్రారంభోత్సవ ప్రాంగణంలో వీఐపీ గ్యాలరీ, సభ ప్రాంగణం, వీవీఐపీ, జనరల్ పార్కింగ్ ప్రదేశాల్లో బందోబ స్తులో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మురళీ కృష్ణ, సీఐలు కృష్ణ, మొగిలి,



శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సదన్ కుమార్, మధుకర్, నాగేశ్వరరావు, ఆర్ఐలు రమేశ్, యాదగిరి, ఎస్ఐలు పాల్గొన్నారు.